సుల్తానాపురంలో విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు

మహనీయుల విగ్రహావిష్కరణ

అలంపూర్, ఏప్రిల్ 14 : బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అలంపూర్ మండలం సుల్తానా పురంలో ఎమ్మెల్యే విజయుడు అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే అన్నారు. దేశం కోసం పాటు పడిన మహనీయులను మరువ కూడదని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కిశోర్, ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలు మన సంస్కృతి కి చిహ్నాలు

చెన్నారంలో పొట్టేళ్ల బండి ఎక్కిన మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

- **మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి**

గోపాల్‌పేట, ఏప్రిల్ 14 : గ్రామ దేవతలు మన సంస్కృతికి చిహ్నాలని, చౌడేశ్వరీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఏదుల మండలంలోని చెన్నారంలో చౌడేశ్వరీ దేవత విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాల్లో సోమవారం మాజీ మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చౌడేశ్వరీ మాత ఆలయం చుట్టూ ఎద్దుల బండ్ల, ట్రాక్టర్ల, పొట్టేళ్ల బండ్ల ప్రదర్శనను ప్రారంభించి, పొట్టేళ్ల బండిపై ఎక్కి గ్రామస్తులను ఉత్సాహపరిచారు. ఆయన వెంట బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి నాయకులు ఆశన్న, చిన్నయ్య, మల్లయ్య, శ్రీశైలం, సంజీవ్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలోని 33వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కరణం కిట్టు(నాగేశ్వరరావు) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాజీ మంత్రి వెంట మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్, కోడేరు రఘువర్ధన్‌రెడ్డి, పూజ వెంకటేశ్వరరెడ్డి, కడియం శేఖర్, విక్రమ్, అనిల్, యాది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా..

- **మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**


వనపర్తి జిల్లాకేంద్రంలోని ఏరియా దవాఖానలో బీఆర్ఎస్ కార్యకర్త సీతమ్మను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

పాన్‌గల్, ఏప్రిల్14 : ఆపదలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని, అధైర్యపడొద్దని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని శాగాపూల్ తండాకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సీతమ్మ ఇటీవల అనారోగ్యానికి గురై వనపర్తి జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్నది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి దవాఖానలో బాధిత మహిళను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

అమృత్ 2.0 తో తాగునీటి సమస్యకు పరిష్కారం

- **ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి**

గద్వాల, ఏప్రిల్ 14 : అమృత్ 2.0 పథకం ద్వారా ప్రజల తాగునీటి సమస్యకు పూర్తి పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మోమిన్‌మహేలా, బీసీ కాలనీలో రూ.3.4 కోట్లతో నిర్మాణం చేపట్టే మంచి నీటి ట్యాంకుల నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రజలకు తాగునీటి సమస్య తీర్చేందుకు మోమిన్‌మహేలాలో రూ.1.4కోట్లతోఆరు లక్షల లీటర్ల సామర్థ్యం , బీసీ కాలనీలో రూ.2కోట్లతో 10లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు చెప్పారు. గద్వాల జిల్లా చుట్టూ మరో మూడు ట్యాంకులు ఏర్పాటు చేయడం కోసం స్థల పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గట్టుతిమ్మప్ప, జంబు రామన్‌గౌడ్, గడ్డంకృష్ణారెడ్డి, వేణుగోపాల్, శ్రీధర్‌గౌడ్, వెంకట్రాములు, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 366 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
M. Prasad and Others ...OPPONENTS
NOTICE
1. M. Prasad S/o M. Srinivasulu, Aged: 44 years, Occ: School Asst., O/o. ZPHS, Madanapur Village and Mandal, Wanaparthy Dist, Cell No. 9866039627.
2. M. Prakash S/o M. Srinivasulu, Aged: 47 years, Occ: School Asst. English, Emp. ID. 1750455, O/o. ZPHS, Balijepally Village, Peddmandadi Mandal, Wanaparthy Dist, Cell No. 7981486825.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
"BY THE ORDER OF THE ARBITRATOR"
Mahabubnagar
ABDULKHADER Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **BAKKOLLA SWAPNA** W/o **BAKKOLLA KESHAVULU**, R/o H.No: 41-241/3, Teachers Colony, Wanaparthy Town and Dist., Telangana, hereby State that my name was recorded in my Husband's Passport No.M7278240 as **BAKKOLLA SWAPNA.** My actual and correct name is **CHEERLA SWAPNA** W/o **BAKKOLLA KESHAVULU.**
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748


గద్వాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

వనపర్తిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు బాసుహన్మంతు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- **వాడ వాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు**

గద్వాల/ వనపర్తి టౌన్/ అలంపూర్/ అయిజ/ అయిజ రూరల్/ వడ్డేపల్లి/ ధరూరు/ మల్దకల్/ కొత్త కోట, ఖిల్లా ఘణపురం/రాజోళి/ అమరచింత/ పెబ్బేరు/ పాన్‌గల్/గోపాల్ పేట/గద్వాల రూరల్/మానవపాడు/ఎర్రవల్లి చౌరస్తా, ఏప్రిల్14: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో వివిధ మండలాలు, ఆయా గ్రామాల్లో పలు పార్టీల నాయకులు, ప్రజలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, కాలనీల్లోని ప్రధాన చౌరస్తాల వద్ద అంబేద్కర్ చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయగా యువకులు ఉత్సాహంతో పాల్గొని రక్తదానం చేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్‌చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పూలమాల నివాళులర్పించారు. అలాగే మాజీ జడ్పీచైర్‌పర్సన్ సరిత ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని చేతిలో పట్టుకొని ఊరేగింపుగా అంబేద్కర్ చౌక్‌కు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే అంబేద్కర్‌చౌక్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుడు బాసుహన్మంతు, బీఆర్ఎస్‌వీ నాయకుడు పల్లయ్య వేర్వురుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి, ఎమ్మెల్యే కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనారెడ్డి, డీసీసీబీ చైర్మన్ మామిళ్లమల్లి విష్ణువర్ధన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వనపర్తి జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపోలో టీఎస్ ఆర్టీసీ స్థాపన వర్కర్స్ డిపో కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జేవీ. స్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీపీఐ పట్టణ కార్యదర్శి రమేశ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొత్తకోట మండలంలోని చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పలు పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా అంబేద్కర్ జయంతిని పురస్కరించుని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం పక్కనే మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రాజోళి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుంచి బస్టాండ్ వరకు అంబేద్కర్ 20అడుగులతో కటౌట్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ర్యాలీలో యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నృత్యాలు చేశారు. ఖిల్లాఘణపురం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజీపేట రమేశ్‌గౌడ్ హాజరై అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, విద్యార్థులకు వివరించారు

కొత్తకోట చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న వివిధ పార్టీల నాయకులు

మదనాపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అఖిలపక్షం నాయకులు

పాన్‌గల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు.

పెబ్బేరులో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రాజోళి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు

అమరచింతలో అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు

అయిజలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అఖిలపక్ష కమిటీ నాయకులు

గద్వాల పీజీ సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కళాశాల అధ్యాపకులు

శాంతినగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

అంబేద్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**

వనపర్తి టౌన్, ఏప్రిల్ 14 : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని వారి ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేవలం విద్య ద్వారానే సమాజంలో గౌరవం ఆర్థిక సమానతలు సాధించవచ్చని చాటి చెప్పారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఏడి మల్లికార్జునరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంధం గట్టయ్య, సంఘం నాయకులు గంధం నాగరాజు, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అంబేద్కర్ తోనే చిన్న రాష్ట్రాల ఏర్పాటు : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో చిన్న రాష్ట్రాల ఏర్పాటు వల్ల అభివృద్ధి సాధ్యం అన్న వారి ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 14 : రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు రూ.500 బోనస్ లబ్ధి పొందాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తి మండలం శ్రీనివాసపురం గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివాసేనారెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్ , రైతులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న టిప్పర్, జేసీబీ స్వాధీనం

పెబ్బేరు, ఏప్రిల్ 14: పెబ్బేరు మండలం రంగాపురం సమీపంలోని కృష్ణానదిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్, జేసీబీలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై యుగంధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తెల్లవారు జామున సిబ్బంది కృష్ణానది వంతెన వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ బాగోతం బయటపడిందన్నారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ యజమాని జోగులాంబ గద్వాల జిల్లా గోన్‌పాడుకు చెందిన వడ్ల శంకర్‌నాయుడు, డ్రైవర్ బీచుపల్లిపై, జేసీబీ యజమాని ఇదే జిల్లా ఇటిక్యాల మండలం కొండపేటకు చెందిన నర్సింహ, డ్రైవర్ సింగోటపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

గద్వాల అర్బన్, ఏప్రిల్ 14 : పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన ఘటన గద్వాల మండలం పరిధిలో చోటు చేసుకున్నది. గద్వాల రూరల్ ఎస్సై శ్రీకాంత్ వివరాల మేరకు.. మండలంలోని పరుమాల శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకొని దాడి చేయగా ఆరుగురిని అదుపులోకి తీసుకోగా నలుగురు పరారైనట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.15,050 నగదు స్వాధీనం చేసుకొని వారి దగ్గర 6 ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పరారైన వారి వివరాలను కూడా ఆరా తీస్తున్నట్లు తెలిపారు.

మల్లెందొడ్డి వాసికి కవిశేఖర, బిరుదు ప్రదానం

మల్దకల్, ఏప్రిల్ 14 : మండలంలోని మల్లెం దొడ్డి గ్రామ నివాసికి కవిశేఖర, బిరుదు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో త్యాగరాయ గాన సభ చిక్కడిపల్లిలో రామదాసు ఆసాహితి కళా సేవా సంస్థ వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా సాహిత్య సేవలను అందిస్తున్నందుకు గానూ ఆ సంస్థ వారు మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన కవి రచయిత నారాయణకు సోమవారం కవిశేఖర్ బిరుదుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా సంస్థ అతిథులు ట్రాఫిక్ అదనపు డీసీపీ తేజావత్ రాంనాయక్, డాక్టర్ రాజగోపాల్ డాక్టర్ రాధా కుసుమ, దూత రామకోటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు భాషాకు నారాయణ సేవ చేస్తూ ప్రస్తుతం బాల కవులను తయారు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం ఆయనను శాలువా, మెమోంటోలతో సన్మానించారు. కార్యక్రమంలో బాల కవులు సాయితేజా, హర్షిత్, హితేశ్, సాయి, కవులు రామకృష్ణ, చంద్రమౌళి, డాక్టర్ రవీందర్ బాబు, నారాయణరావు, భీమా శ్రీనివాసరావు, కవులు, కళా కారులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

అయిజ, ఏప్రిల్ 14 : బైక్ ఢీకొని ఇద్దరికీ గాయాలైన ఘటన మండల పట్టణంలో చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాసా చారి కథనం మేరకు అయిజ పట్టణానికి చెందిన బోయ నర్సింహులు ఆదివారం రాత్రి రోడ్డుపై వెళ్తుండగా, కాట్రపల్లికి చెందిన చెన్నప్ప బైక్‌తో ఢీకొట్టాడు. దీంతో ఇరువురికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రులను గద్వాల దవాఖానకు తరలించగా, పరిస్థితి విషమంగా ఉండడంతో కర్నూల్‌కు తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు, నర్సింహులుకు కర్నూల్‌లోనే చికిత్స అందిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై పేర్కొన్నారు.

మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో డబ్బా దగ్ధం

అమరచింత, ఏప్రిల్ 14 : విధి నిర్వహణలో భాగంగా సోమవారం తెల్లవారు జామున రోడ్లను శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది రాజీవ్‌గాంధీ చౌరస్తాలో రోడ్డు పక్కన ఉన్న కట్టెల డబ్బ వెనుక భాగంలో చెత్తను పోగుచేసి నిప్పు పెట్టి మంటలను అర్పివేయకుండా పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో మంటలు చేలరేగి పక్కనే సైకిల్ షాప్ డబ్బాకు అంటుకోవడంతో అందులో ఉన్న సైకిళ్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోవడంతో రూ.50 వేల వరకు నష్టం జరిగిందని నిర్వాహకుడు కమీర్‌దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కనే సైకిల్‌షాప్ పెట్టుకుని జీవనం గడుపుతున్న తనకు మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తీరని నష్టం కలిగిందని తనకు నాయ్యం చేయాలని కోరుతున్నాడు.

ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని రక్షించిన పోలీసులు

పెబ్బేరు, ఏప్రిల్ 14: కుటుంబ సమస్యలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోబోయిన వ్యక్తిని పెబ్బేరు పోలీసులు రక్షించిన ఘటన సోమవారం చోటు చేసుకున్నది. ఎస్సై యుగంధర్‌రెడ్డి కథనం మేరకు పెబ్బేరు మండలం అయ్యవారిపల్లికి చెందిన ఆంజనేయులు తాను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు ఓ వీడియోను వాట్సాప్ గ్రూపుల్లో పెట్టాడు. ఈ విషయంపై గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అతడి ఫోన్ లొకేషన్ ఆధారంగా రంగాపురం సమీపంలో ఉన్న అతడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆంజనేయులు వద్ద ఉన్న పురుగు మందుల డబ్బాను స్వాధీనం చేసుకొని అతడిని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

- **కలెక్టర్ సంతోష్**

గద్వాల, ఏప్రిల్ 14 : అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని కలెక్టర్ సంతోష్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సోమవారం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఏవో నరేందర్, అధికారులు సరోజ, రమేశ్‌బాబు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గద్వాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ రావుల గిరిధర్

అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

- **ఎస్పీ రావుల గిరిధర్**

పెద్దమందడి, ఏప్రిల్ 14: అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో రైజింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రైసింగ్ హాండ్స్ వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రైజింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవ సంస్థ వారిని గ్రామస్తులను, యువతను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, మండల నాయకుల, యువకులు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చలో వరంగల్ వాల్‌పోస్టర్ విడుదల

అమరచింత, ఏప్రిల్ 14: ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలో మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజు, బీఆర్ఎస్వీ నాయకుడు నరేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రమేశ్, పట్టణ అధ్యక్షుడు నర్సింహులుగౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ జెండా కట్ట వద్ద రజతోత్సవ బహిరంగసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభ కోసం నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలకు వివరించాలని చూచించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అమరచింతలో వాల్‌ప